GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

సోమవారం 23-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ప్రజల ఆశలు కాంగ్రెస్ బడ్జెట్ నిరాశలు

- బీసీలకు హామీలు కేటాయింపులు మాత్రం కేవలం 3.86%
- ఎస్సీ, ఎస్టీ వర్గాలపై 50% పైగా కోతలు ఇది ద్రోహం కాదు మరి ఏమిటి?
- 4.5 లక్షల ఇళ్ల హామీ వాస్తవం మాత్రం కాగితాలపై మాత్రమే
- నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు మాటల్లోనే బడ్జెట్‌లో జాడ లేదు
- రెండున్నర సంవత్సరాల్లోనే 3.75 లక్షల కోట్ల అప్పులు అభివృద్ధి ఎక్కడ?
- ప్రజల సంక్షేమం కంటే రాజకీయ ప్రయోజనాలు ఎక్కువ
- కాంగ్రెస్ బడ్జెట్ ఒక అంకెల గారడీ ప్రజలను వంచించే 'పరాభవ బడ్జెట్'
- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆగ్రహం

7లో



# మాది పీపుల్స్ బడ్జెట్

- ప్రజల జీవన ప్రమాణ స్థాయిపెంచే బడ్జెట్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



6లో

ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో): ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కు సంబంధించిన ప్రధాన అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్ పాయింట్స్ మాది పీపుల్స్ బడ్జెట్. సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఉపయోగపడే సంఖ్యలు ఇవి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో పుట్టడం మా అదృష్టం, ఈ రాష్ట్రంలో జీవించడం మా భాగ్యం అన్న భరోసాను ప్రభుత్వం కల్పిస్తుంది. బిడ్డ పుట్టినప్పటినుంచి చనిపోయే పండు ముదుసలి వరకు ప్రతి ఒక్కరికి ఏదో రకంగా ఒక ప్రభుత్వ పథకం దేశంలో ఎక్కడా లేని రీతిలో ఈ రాష్ట్రంలో అందుతుంది అన్నారు.కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం. సిపెక్ సర్వే ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా బీమా పథకం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. మన పిల్లలే రేపటి సంపద, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందుబాటులోకి తీసుకువచ్చా. ఆరు రోజుల్లో మూడు రోజుల పాటు రాగిజావ మూడు రోజులపాటు మన బిడ్డలకు పాలు అందిస్తామన్నారు. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలంటే దేహదారుఢ్యం కావాలి అందుకు పౌష్టిక ఆహారం అవసరమని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.



2లో

# అక్రమ హుక్కా కేంద్రంపై దాడి

## పది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

గండిపేట(క్రైం మిర్రర్): అక్రమ హుక్కా కేంద్రంపై మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దాడి చేసి పది మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం వట్టెపల్లి ప్రాంతంలో మహ్మద్ తన్వీర్(23) అక్రమంగా హుక్కా

# మాది పీపుల్స్ బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)



ఎదిగే పిల్లలకు బలమైన ఆహారం ఇస్తే మెదడు చురుకుగా పని చేస్తుందని తెలిపారు. యుక్త వయసులో తమ కెరీర్‌కు సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకునేందుకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం. మన పిల్లల పట్ల మానవీయ కోణంతోపాటు మన మానవ వనరులను సాన పట్టి వజ్రాలుగా మార్చేందుకు ఈ పథకాలు తీసుకొచ్చామన్నారు. విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇంగ్లీష్ మీడియాని ప్రోత్సహిస్తున్నాం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడం, డైట్ చార్జీలు పెంచడం, ప్రతి నియోజక వర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, అల్పాహారం భోజనం డ్రెస్ పుస్తకాలు అన్ని ఉచితంగా అందిస్తూ వారు చదువుకున్నంత కాలం ఉచితంగా చదివించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం, ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 చొప్పున మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండొద్దనేదే మా ప్రభుత్వ లక్ష్యం. ఎంత త్వరగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే అంత త్వరగా బిల్లులు చెల్లిస్తాం. పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్తాం రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా ఇందులో 1.06 కోట్ల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఈ ప్రభుత్వం మమ్ములను జాగ్రత్తగా చూసుకుంటున్న భరోసా కల్పించాం ఈ ప్రభుత్వం ఉద్యోగులను బాగా చూసుకుంటుంది. ఉద్యోగస్తుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు. రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఈ తరహా పథకం తీసుకొచ్చాం. ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా . 60 సంవత్సరాల వరకు పది లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాం. రాష్ట్రంలో అనేక రంగాలకు రాయితీలు కల్పిస్తున్నాం వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే. 68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేసాం. 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా జమ చేస్తాం .

ప్రపంచీకరణకు అనుగుణంగా మన బిడ్డలకు నైపుణ్యం నేర్పేందుకు స్కిల్ యూనివర్సిటీని స్థాపించాం, ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పుతున్నాం. ఇంటర్ తర్వాత అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో చదువుకునే విద్యార్థులకు 2000 రూపాయల స్కాలర్షిప్ అందించబోతున్నాం విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్. మన మానవ వనరులకు విదేశాల్లో అత్యధిక డిమాండ్ ఉంది. మన యువతకు ఆయా దేశాల భాష నేర్పడమే కాదు, అక్కడి రాయబార సంస్థలతో మాట్లాడి పాస్పోర్ట్ వీసా వంటివి టామ్ కామ్ ద్వారా సమన్వయం చేస్తున్నాం. హాస్టల్లో వైద్యానికి కొరత లేదు 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సహాయం అందుతుంది. ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటివరకు 30 వేల మల్టీ స్పెషాలిటీ వసతి కలిగిన బెడ్స్ ఉన్నాయి. మొత్తంగా 44,029 మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బెడ్స్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. 12,720 బెడ్స్ సెకండరీ స్థాయి హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయి. టిమ్స్, నిమ్స్, తో పాటు ఉస్మానియా కొత్త బిల్డింగ్, సనత్ నగర్, ఎల్బీనగర్ వంటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ కొరితన అందుబాటులోకి తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక వైద్య సదుపాయాలు ఉచితంగా రాష్ట్ర ప్రజలకు అందించనున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి హ్యూఎ మోడల్ ద్వారా 13,500 కోట్లు .జిడిపిలో దేశంలోనే రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచేందుకు క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని తీసుకువచ్చాం.

# అక్రమ హుక్కా కేంద్రంపై దాడి

సెంటర్ నడిపిస్తున్నాడన్నారు. ఆపరేషన్ సమయంలో హుక్కా పార్లర్ నడపడానికి అవసరమైన ఎలాంటి చెల్లుబాటు అయ్యే అనుమతులు, లైసెన్స్ లేకుండా ఆ సంస్థ పని చేస్తున్నట్లు ఆ పార్లర్ నివాస ప్రాంతాలకు సమీపంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. హుక్కా పరికరాలు, సంబంధిత సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలంలో ఉన్న మొత్తం 10 మందిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ అక్రమ కేంద్రాన్ని నడుపుతున్న నిర్వాహకులు, బాధ్యులపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సరైన అనుమతి లేకుండా హుక్కా కేంద్రాలను నడపడం చట్ట ఉల్లంఘన అని దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడానికి నిరంతర తనిఖీలు, అమలు చర్యలు కొనసాగుతాయన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# అత్తాపూర్ జీహెచ్ఎంసీలో 'ప్రాపర్టీ టాక్స్' పరిష్కార వేదిక

ప్రజల ముంగిటకే పాలన.. ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలి: డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):** పన్ను చెల్లింపుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించి, వారికి మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా రాజేంద్రనగర్ జోన్, అత్తాపూర్ సర్కిల్-20 కార్యాలయంలో 'ప్రాపర్టీ టాక్స్ పరిష్కార వేదిక'ను ఆదివారం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పన్నుకు సంబంధించిన వివిధ సమస్యలపై ప్రజల నుండి భారీగా ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆస్తి పన్ను విధింపులో తప్పులు, పేరు మార్పిడి (మ్యుటేషన్), పెండింగ్ అడ్జస్ట్‌మెంట్లపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. అందిన ప్రతి ఫిర్యాదును ఏమాత్రం జాప్యం చేయకుండా, నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న ఏఎంసీలు మరియు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఇలాంటి వేదికలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఏఎంసీలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఇతర విభాగాల అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల బ్రతుకులు చిందరవందరం

తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆవేదన



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్‌లో పారిశుద్ధ్య కార్మికుల దయనీయ పరిస్థితులపై తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వట్టిపల్లి ప్రాంతానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు ఎస్. శంకరమ్మ (55), గగన్‌పాడ్ నివాసి, మార్చి 8, 2026న ఉదయం విధులకు వస్తున్న సమయంలో శంషాబాద్ ప్రాంతంలో అతివేగంతో వచ్చిన కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే తోటి కార్మికులు ఆమెను శంషాబాద్‌లోని సన్‌రైజ్ హాస్పిటల్‌లో చేర్పించారు. ఈ ప్రమాదంపై సంబంధిత అధికారులు స్పందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. సంఘం నాయకులు విషయాన్ని అడిషనల్ కమిషనర్ ఎన్. రవి కిరణ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యతో మాట్లాడి సమాచారం సేకరించారు. తదుపరి, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యతో కలిసి మున్సిపల్ యూనియన్ ప్రతినిధులు, అత్తాపూర్ సర్కిల్ అధికారులు డి.ఈ తిరుపతి, ఏ.ఈ ఆశిష్ కలిసి శంకరమ్మ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమెకు ఎడమ చెయ్యి విరగడం, పక్కటెముకలు దెబ్బతినడం వంటి తీవ్ర గాయాలు కావడంతో పూర్తిగా కోలుకో వడానికి సుమారు సంవత్సరం సమయం పట్టే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ....మానవత్వ దృక్పథంతో అధికారులు కార్మికురాలికి ఆర్థిక, వైద్య సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే, రాజేంద్రనగర్ జోన్ పరిధిలో 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమం పేరుతో పారిశుద్ధ్య కార్మికులపై అధిక పనిభారం మోపుతున్నారని విమర్శించారు. రోజూ 2-3 కిలోమీటర్లు నడిపిస్తున్నారని తెలిపారు...

# కాంగ్రెస్ 3వ వార్డు అధ్యక్షుడిగా పర్నె శివారెడ్డి నియామకం



**చౌటుప్పల్, మే 22, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండల పరిధిలోని లింగోజీగూడెం 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పర్నె శివ రెడ్డి నీ ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పురపాలక అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్, మూడవ వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి తో కలిసి ఆదివారం పర్నె శివారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివ రెడ్డి మాట్లాడుతూ.. వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లడంలో కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఊదరి నర్సింహా, మాజీ వార్డు అధ్యక్షుడు ఎర్రగోని లింగస్వామి యాదవ్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తొర్పునూరి శ్రీకాంత్, ఆలయ బండమీది ఎల్లయ్య, మాజీ వార్డు కౌన్సిలర్ బండమీది మల్లేష్, కాంగ్రెస్ పార్టీ పుర కమిటీ ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలో బోయపల్లి రాఘువేందర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నాదర్గుల్ డివిజన్ పరిధిలోని అల్మాస్‌గూడాలో ఉన్న శ్రీ శ్రీ హోమ్స్‌లో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి, అలాగే మధురా నగర్ కాలనీ ఫేజ్-3లో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎఐసిసి విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో (మార్కెట్ డైరెక్టర్) బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, శ్రీ శ్రీ హోమ్స్ కాలనీ ప్రెసిడెంట్ రంజిత్ గౌడ్, మధురా నగర్ కాలనీ ఫేజ్-3 ప్రెసిడెంట్ గిరి ప్రసాద్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీలో స్వర్ణ నంది ఉగాది పురస్కారం అందుకున్న భట్టు ఉపేందర్



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీ పురం కి చెందిన ఫోటోగ్రాఫర్ భట్టు ఉపేందర్ స్వర్ణ నంది ఉగాది పురస్కారం అందుకున్నారు. నిన్న ఖమ్మంలో మొగిలి ఎంఎస్ ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో ఖమ్మం రామగిరి ఫంక్షన్ హాల్ లో ఫోటోగ్రాఫీ రంగంలో అందించిన సేవలకు గాను ఆయనకు స్వర్ణ నంది పురస్కారం తో పాటు మేమెంటో అందుకున్నారు. ఈ అవార్డు ప్రధానం చేసిన వారిలో మొగిలి నాగ సాయి తెలంగాణ ఉద్యమకారుల పూర్వం జిల్లా అధ్యక్షులు డాక్టర్ పాలకుర్తి కృష్ణ మూసా అలీఖాన్,వడ్డే జగన్ కవులు కళాకారులు సినీ నటులు సామాజికవేత్తలు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)జర్నలిస్ట్ తొర్ర రమేష్ కు విపంచి ఫౌండేషన్ ఉగాది పురస్కారం

- నేడు రవీంద్రభారతిలో ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం
- విపంచి ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 22:** గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక,సాహిత్య, సాంస్కృతిక,విద్యా కార్యక్రమాలలో కృషి చేస్తున్న విపంచి ఫౌండేషన్ ప్రతీ ఏటా ఇచ్చే ప్రతిష్ఠాత్మక పురస్కారానికి సీనియర్ జర్నలిస్ట్ తొర్ర రమేష్ ని విపంచి ఫౌండేషన్ ప్రత్యేక జూరి కమిటీ ఎంపిక చేసింది. పత్రికా రంగంలో తొర్ర రమేష్ చేస్తున్న కృషికిగాను ఈ అవార్డును ప్రకటిస్తున్నామని నిర్వాహకులు చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త తొర్ర విష్ణు తమ్ముడైన తొర్ర రమేష్ భువనగిరిలో డిగ్రీ చదువుకుంటున్న సమయం నుండే జర్నలిజంపై ఆసక్తితో పలు పత్రికల్లో స్థానిక సమస్యలపై స్పందిస్తూ సుమారుగా 30 సంవత్సరాల నుండి సాహిత్య పరిశోధక వ్యాసాలతో తెలుగు భాషా సాహిత్యానికి



తనవంతు సేవలు అందిస్తున్నాడని అన్నారు. చిన్న వయస్సులోనే సాహితీ మాగాణంలో చెరగని ముద్రను వేసుకున్నాడని తెలిపారు. జర్నలిస్ట్ తొర్ర రమేష్ నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్టు పనిచేస్తున్నారన్నారు. భవిష్యత్తో మరిన్ని రచనలు చేసి తెలంగాణకు మరింత ఖ్యాతిని తీసుకురావాలని కాంక్షించారు. నేడు రవీంద్ర భారతిలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు విపంచి ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్ తెలిపారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రముఖులు హాజరవుతారని సమన్వయకర్తలు తెలిపారు.

# చెరువు నిండి అలుగు పోస్తుండటంతో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)దమార్చి 22:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో చెరువు నిండి అలుగు పోస్తుండటంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చెరువుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల చేయడంతో మల్లాపూర్ చెరువు జలకళతో కళకళలాడుతుండగా గ్రామ ప్రజలతో కలిసి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మల్లన్న సాగర్ జలాలతో ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు.నియోజకవర్గంలోని ప్రతి చెరువునూ నింపి రైతులకు సాగునీరు అందించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఎన్నో సంవత్సరాలుగా నీటి కోసం ఎదురుచూసిన రైతులకు ఇది శుభసూచకమని అన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని పూర్తిగా సస్యశ్యామలం చేసి రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమే



తమ సంకల్పమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.చెరువులు నిండితే పంటలు పండుతాయి,రైతు ఆనందంగా ఉంటాడు,గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

# తెలంగాణ బడ్జెట్లో అన్ని వర్గాలకు అన్యాయం

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్

**చౌటుప్పల్, మార్చి 22, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ లకు తీవ్ర అన్యాయం చేశారని చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు, దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ గిరికటి నిరంజన్ గౌడ్ ఆరోపించారు. ఆదివారం చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వం టాప్ గేర్ లో నడిస్తే, ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ రివర్స్ గేర్ లో నడుస్తుందన్నారు. బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయల చొప్పున ఖర్చు చేస్తామని చెప్పి దారుణంగా వెన్నుపోటు పొడిచారని అన్నారు. మరో ఏడాది కలిపి 60 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా ఇందులో సగం కూడా కేటాయించలేదన్నారు. ఎస్సీ,ఎస్టీల సంక్షేమంలో ఏకంగా 70 శాతం వరకు నిధులు తగ్గించి ప్రభుత్వం ఉసురుమనిపించిందని అన్నారు. దళిత బంధు సంక్షేమాన్ని సమాధి చేశారని తెలిపారు. రుణమాఫీ పూర్తి చేయలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల పాలనలో ఏకంగా 3.75 లక్షల కోట్లు అప్పు చేసిందని తెలిపారు. బడ్జెట్లో కొత్త ఉద్యోగాల భర్తీ ప్రస్తావన లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేసిన 60 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల పథకంతో ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చకుండా, ఒక ప్రాజెక్టు కట్టకుండా బడ్జెట్ చూపించడం సిగ్గుచేటు అన్నారు. బడ్జెట్ లో జర్నలిస్టుల ఊసే ఎత్తలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకి అరచేతిలో వైకుంఠం చూపి దారుణంగా దగా చేశారన్నారు. బడ్జెట్లో అన్ని వర్గాలకు మొండి చేయి చూపడం దారుణమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, రైతుబంధు జిల్లా మాజీ డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, మూడు కమిటీల సభ్యులు బాత రాజు యాదయ్య, చెన్నగోని వెంకటేశం, బాతరాజు లింగస్వామి, టి ఎస్ ఆర్ ఎస్ వి సభ్యులు ఊదరి గణేష్, గంగాదేవి శివ, ఎండి అత్తు, శిగ మహేష్ గౌడ్, సోమ శ్రీధర్ రెడ్డి, ఈదుల రాంప్రసాద్, గండి విజయ్ పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 22:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వారి కార్యాలయంలో ఆదివారం రోజున ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు కమ్మగాని మహేష్,జిల్లాల రాజిరెడ్డిలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,మండల కాంగ్రెస్ నాయకులు ముద్దసాని సిద్ధులు,కందడి అనంత రెడ్డి, దిగోజు నరసింహ చారి,నాగం లక్ష్మారెడ్డి,ఎలగందుల సాయి, దిగోజు భరత్,తదితరులు పాల్గొన్నారు.

# తవిటి నర్సిరెడ్డిని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 22:** తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిల సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన తవిటి నర్సిరెడ్డిని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, కార్యదర్శి కందడి అనంతరెడ్డి, మండల కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,ఓబీసీ సెల్,కిసాన్ సెల్,బీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య,నాగం లక్ష్మారెడ్డి, కట్టుకోల హనుమంత గౌడ్, మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహ చారి,మాజీ సర్పంచ్ జన్నాయకోడె నగేష్,రాయిపల్లి సర్పంచ్ ఇందిరాల అంజయ్య, తిమ్మాపురం సర్పంచ్ కొనన లక్ష్మి కిష్టయ్య,మండల నాయకులు మౌలానా, జెట్ట ధనంజయ, ఎలగందుల మహేష్, సుంకరీ నిరంజన్, రవి,స్వామి దిగోజు భరత్,తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం అందజేత



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ లోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన దాసరి నరసింహ భార్య పద్మమ్మ గత వారం లో మరణించింది ఈ సందర్భంగా వారి కుటుంబానికి చిట్యాల సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో సంతోష్ నగర్ చర్చి తరపున క్రైస్తవ సంఘం నాయకులు పద్మ కుటుంబ సభ్యులకు ఒక కింటా బియ్యం బస్తా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘం జిల్లా అధ్యక్షులు పోకల అశోక్, జాన్ ప్రకాష్ , మలాకి , పోకల సామిల్ , పోకల యేసు రత్నం , పాస్టర్ తిమోతి శ్రీను విజయ్ మోబిన్ , గణేష్ అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు

# యాజమాన్యంతో కుమ్మక్కై సమస్యలు పరిష్కరించని గుర్తింపు సంఘం

**మందమర్రి టౌన్ మార్చ్ 22 క్రైమ్ మిర్రర్:** సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఏఐటీయూసీ ఏ ఒక్క కార్మికుల డిమాండ్ ను పరిష్కరించలేక పోయిందని ఐఎన్టీయూసీ నాయకులు దేవి భూమయ్య కాంపల్లి సమ్మయ్య ఆదివారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు మాట్లాడుతూ గుర్తింపు సంఘం గా ఎన్నికైన ఏఐటీయూసీ యాజమాన్యంతో కుమ్మక్కై సమస్యలు పరిష్కరించుకోవాల్సిన అవకాశం ఉన్నటువంటి స్ట్రక్చర్ మీటింగులను బహిష్కరించి కార్మికుల సమస్యలను గాలికి వదిలేసిందని అన్నారు. సమస్యలు పరిష్కరించలేని ఏఐటీయూసీ ఐఎన్టీయూసీ సంఘం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే కార్మికుల సమస్యలు పరిష్కరించబడటం లేదని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని సూచించారు. ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నాయకులు జనక్ ప్రసాద్ ప్రభుత్వంతో సి అండ్ ఎండి అధికారులతో చర్చలు జరిపి 35 సంవత్సరాలు ఉన్న సర్వీసు వయస్సును 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందని చెప్పారు. ఎన్నో



సంవత్సరాలుగా మూసి ఉన్న నైనీ బ్లాకు బొగ్గు గనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపెన్ చేసిందని చెప్పారు. గుర్తింపు సంఘం అయినటువంటి ఏఐటీయూసీ ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పట్టించుకుని స్ట్రక్చర్ మీటింగ్లో పాల్గొని మెడికల్ బోర్డు నిర్వహణ పై దృష్టి సాధించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఏ భూమయ్య, చీఫ్ ఆర్గనైజర్ నరేందర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై సత్యనారాయణ,ఆర్ శ్రీనివాస్, ఓదేలు ,పిట్ సెక్రటరీలు సుధాకర్, తిరుపతి, సాంబయ్య, బాపు, కన్నయ్య, కిషోర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని చిన్ననెమిల ఎక్స్ రోడ్ లోని సాయి సిద్ధార్థ ఫంక్షన్ హాల్ లో శ్రీ రామకృష్ణ విద్యా మందిర్ లో పదవ తరగతి(2011-2012 బ్యాచ్) చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమ చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. 15 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత కలిసి తమ స్నేహితులతో ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి,మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జేరిపోతుల వెంకన్న గౌడ్, కరస్పాండెంట్ కొలిచల్మ ఉపేందర్, డైరెక్టర్లు గుర్రం యాదగిరి గౌడ్,రామసహాయం రఘువీర్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శనిగల శ్రీనివాస్,తంగెళ్లపల్లి వీరన్న,



పిల్లలమర్రి మల్లయ్య,బింగి నాగయ్య,రామ సహాయం లక్ష్మారెడ్డి,గుర్రం సురేందర్ రెడ్డి, వెంకటలక్ష్మి,ఉష,ఊర్మిళ, విద్యార్థుల విద్యార్థులు నవీన్, పార్థివ్,రాజేష్,సంపత్ రెడ్డి,ధర్మ, మహేష్,సందీప్,రాజేష్,లింగన్న పృథ్వి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**జన్నారం పాఠశాలల తనిఖీలో కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల మార్చి 22 (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచించారు. ఆదివారం జన్నారం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. తరగతి గదులు, వంటశాల, భోజనశాల, నిత్యావసర సరుకుల నిల్వలు, మధ్యాహ్న భోజన నాణ్యత, హాజరు పట్టికలు, వసతి గదులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తోందన్నారు. పాఠశాలల్లో త్రాగునీరు, విద్యుత్, వేర్వేరు మరుగుదొడ్లు, ప్రహరీ గోడ వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పోషకాహారం



అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీరు అందించాలన్నారు. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, హాజరు పెంపుపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని సోలిపురం గ్రామ సర్పంచ్ నకిరేకంటి మురళీకృష్ణ మానస దంపతుల కుమార్తె హన్సిక కుమారుడు హర్షిత్ గౌడ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం వైభవంగా జరిగింది. మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో



జరిగిన కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.. వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



## కోమటి జయరామ్ కి ఎన్టీఆర్ అభిమానుల ఆత్మీయ సన్మానం..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ మయూరినగర్ డివిజన్ లో నల్లూరి పట్టాభిరామ్ , నలమటి నారాయణరావు , మండలపు రంగారావు ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి పదవిని చేపట్టిన శుభ సందర్భంగా కోమటి జయరామ్ కి ఎన్టీఆర్అభిమానుల ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ముఖ్య అతిథిలుగా గరికపాటి మోహన రావు , రవికుమార్ యాదవ్ , బండ్ల గణేష్ , సారంగపాణి , కిలరి మనోహర్, పుల్లారావు , అడుసుమిల్లి శ్రీనివాస్ రావు మరియు విష్ణువర్ధన్, పి. ఆనందం, ఎ రంగరాజు, వి ఈశ్వరరావు. వి సుబ్రమన్యం, వి సుబ్బరాజు, వి శ్రీనివాస,బి శేషగో రావు, తాళ్లూరి రమేష్, కె.రాజేష్, శేషయ్య, రామకృష్ణ, జె.శ్రీనివాస్, శివ ప్రసాద్,సురేష్ బాబు, బి.వాసుకేశ్వరావు, ప్రభు,దినకర్, నాగేంద్ర, భాస్కరావు, సతీష్ యాదవ్,ముఖ్య నాయకులు మరియు అభిమానులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రైతు ఉత్సవాలకు పిట్లం నుంచి బయలుదేరిన రైతులు



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్ :**సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్వహించే 'రైతు ఉత్సవాల'కు పిట్లం మండల రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఉత్సాహంగా బయలుదేరారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు మద్దతుగా పెద్ద సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లారు.రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను అభినందిస్తూ ఈ సభ విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ఆరోగ్యంకోసం మేయర్ మహా పాదయాత్ర

**మంచిర్యాల, మార్చి 22(క్రైమ్ మిర్రర్):** ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం కుదుటపడాలని కోరుతూ



మంచిర్యాల మేయర్ దర్ని మధుకర్ ఆదివారం మహా పాదయాత్రను ప్రారంభించారు. కొండగట్టు అంజన్న సన్నిధికి కాలినడకన వెళ్లి మొక్కును ఈ సందర్భంగా చెల్లించుకుంటున్నారు. సీతారాంపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హనుమాన్ స్వాములు, భక్తులతో కలిసి పాదయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.పాదయాత్ర విజయవంతంగా పూర్తవ్వాలని పీసీసీ సభ్యుడు నూకల రమేష్, 33వ డివిజన్ కార్పొరేటర్ ఎంబడి కుమారస్వామి ప్రార్థించారు.

# అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- భీమా కంపెనీల నుంచి డబ్బు ఇప్పించండి
- అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, బీమా ప్రకారం సొమ్ము వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటించారు. అందులో భాగంగా మధిర మండలం ఆత్కూరులోని అగ్నిప్రమాదానికి గురైన శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద ఘటన జరిగిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు, మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులు నుంచి సమాచారం తీసుకున్నారు. అనంతరం కోల్డ్ స్టోరేజీలో ఘటనలో నష్టపోయిన మిర్చి బాధితులతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ శీతల గిడ్డంగిలో రికార్డు ప్రకారం ఉన్న మిర్చి సంబంధిత రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం బీమా ద్వారా అందించాలని అధికారులకు ఆదేశించారు. మధిర మార్కెట్ లో కూడా మిర్చి అమ్మకాలు, కొనుగోలు ఖమ్మం మాదిరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతంలో మళ్లీ మంటలు చెలరేగకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పూర్తిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగం రాక యువకుడు ఆత్మహత్య.. పెళ్లి ముందు విషాదం

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** శివరాంపల్లి వికర్ సెక్షన్ కాలనీలో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర ఘటన చోటుచేసుకుంది. సిద్ధార్థ్ అనే యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు ఎవరితోనూ గొడవలు పెట్టుకునే వ్యక్తి కాదని, ఎప్పుడూ ఉద్యోగం గురించే ఆలోచించేవాడని అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఉద్యోగం రాకపోవడం వల్లే ఈ తీవ్ర నిర్ణయం తీసుకుని ఉండవచ్చని వారు అనుమానం



వ్యక్తం చేస్తున్నారు. ఇంకా కొన్ని రోజుల్లోనే సిద్ధార్థ్ వివాహం నిశ్చయమై ఉండగా, ఇలాంటి ఘటన జరగడం కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది.స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో అత్తాపూర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఖమ్మం లో ఘనంగా శాలివాహన జయంతి ఉత్సవాలు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** కుమ్మర శాలివాహన ప్రజాపతి ఆధ్వర్యంలో యుగ పురుషుడు శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలు ఖమ్మం పట్టణం కొలిచలం బ్రహ్మయ్య నివాసం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన అధ్యక్షుడిగా గుమ్మడిదల వెంకటనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు.శాలివాహన చక్రవర్తికి పూలమాలవేసి శాలివాహన కుల బంధువులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలువురు కుల సేవా పరులను గుర్తించి వారికి శాలివాహన సేవ పురస్కారాలను ప్రధానం చేశారు. కార్యక్రమం లో కేవస్పి అధ్యక్షులు మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తి సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని అందరం కలిసికట్టుగా మన భవిష్యత్తుని నిర్మించుకోవాలని రాజకీయ విద్య రంగాలలో మంచిగా రాణించాలి అని అన్నారు.టీజెఏస్ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాదం మాట్లాడుతూ రాజకీయాలలో కూడా శాలివాహన కులబంధువులు కీలక పాత్ర పోషించాలని అన్నారు.పలువురు వక్తలు మాట్లాడుతూ శాలివాహన జయంతి ఉత్సవాలు నిర్వహించడం సేవా పరులకి పురస్కారాలు ఇవ్వడం వారి సేవ ని గుర్తించడం అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మల్లెల ఉషారాణ కొలిచలం గీత గంగాధర వీరయ్య దరిపల్లి వెంకట నారాయణ దామోదర కుమార స్వామి బాడిశ లింగమూర్తి గుమ్మడిదల సుబ్బారావు బొడ్డుపల్లి వేణు వన్నపరుపు హరినాథ్ బాబు కుదురుపాక నరసయ్య కొలిచలం సామి విలసాగరం వెంకటేశ్వర్లు దరిపల్లి కిరణ్ పాటిబండ్ల రామకృష్ణ పొనుగోటి లక్ష్మణ్ మల్లెల లక్ష్మీపతి చెరుకుపల్లి ఉపేందర్ విలసాగరం వెంకటేశ్వర్లు తీగుళ్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలు కాంగ్రెస్ బడ్జెట్ నిరాశలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూసిన 202627 వార్షిక బడ్జెట్, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం ప్రజలకు తీవ్ర నిరాశను మిగిల్చింది. ఈ బడ్జెట్‌ను "కాకి లెక్కల బడ్జెట్"గా అభివర్ణిస్తూ, ఇది ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కేవలం అంకెల గారడీతో ప్రజలను మోసం చేసే ప్రయత్నమని తీవ్రంగా విమర్శించింది. రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటూ, అప్పుల ఊబిలోకి నెట్టే విధంగా ఈ బడ్జెట్ రూపుదిద్దుకున్నదని ఆదివారం ఉదయం తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "ఎస్సీ సంక్షేమం కోసం గత సంవత్సరం ₹40,232 కోట్లు ఈసారి ₹11,784 కోట్లు (70% భారీ కోత). ఎస్టీ సంక్షేమం: ₹17,169 కోట్లు ₹7,937 కోట్లు (54% కోత). బీసీ సంక్షేమం: 42% రిజర్వేషన్ల హామీ ఉన్నప్పటికీ, బడ్జెట్‌లో కేటాయింపు కేవలం 3.86% మాత్రమే. ఈ కోతలు సామాజిక న్యాయాన్ని తారుమారు చేస్తూ, వర్గాల అభివృద్ధి అవకాశాలను పూర్తిగా దెబ్బతీస్తున్నాయి. ఆర్థిక శాఖకు కేటాయించిన ₹60,438 కోట్లలో 99.6% నిధులు పాత అప్పుల వడ్డీలు, జీతాలకు మాత్రమే వెళ్తున్నాయి. కొత్త అభివృద్ధి, మౌలిక వసతుల కోసం పైసా కూడా కేటాయించబడలేదు. రైతు భరోసా కింద ₹15,000 ఇస్తామని హామీ ఇచ్చినా, బడ్జెట్‌లో పాత లెక్కలనే చూపించారు. మహాలక్ష్మి పథకం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ఇవ్వాల్సిన ₹12,000 భృతి ఊసే లేదు. నిరుద్యోగ భృతి హామీ గాలిలో కలిసిపోయింది. గురుకులాల దుస్థితి, విద్యార్థుల మరణాలపై ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతోంది. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో ₹2.80 లక్షల కోట్ల అప్పుతో కాళేశ్వరం, సీతారామ, మిషన్ భగీరథ, మెడికల్ కాలేజీలు, సెక్రటేరియట్ వంటి శాశ్వత ఆస్తులు నిర్మించబడ్డాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లోనే ₹3.75 లక్షల కోట్ల అప్పులు తెచ్చి, ప్రజలకు ప్రయోజనం లేకుండా ఖర్చు చేసింది. సీతారామ ప్రాజెక్టు: 90% పనులు పూర్తయినా, మిగిలిన పనులకు నిధులు కేటాయించకపోవడం రైతాంగాన్ని నిరాశలోకి నెట్టింది. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, సీతారామ ప్రాజెక్టు, కొత్తగూడెం జిల్లా ఎర్త్ యూనివర్సిటీ నిధులు సాధించలేకపోవడం సిగ్గుచేటు. 202526 సంవత్సరం లో ₹3,04,965 కోట్లు; 202627 సంవత్సరం లో ₹3,24,234 కోట్లు. కేవలం 6.3% మాత్రమే రాష్ట్ర అవసరాలకు తగినంత కాదు. గృహ నిర్మాణం, ఉపాధి హామీలు పెద్దగా ప్రకటించబడ్డప్పటికీ, వాటి అమలుకు తగిన నిధుల పంపిణీ లేదు. రాజకీయ ప్రకటనలు, అంకెల ఆటలపై ఎక్కువ దృష్టి; మౌలిక వసతులు, సంక్షేమం, ఉపాధి వంటి అంశాలకు తగిన ప్రాధాన్యం లేదు.నిధుల మళ్లింపు, సింగరేణి ఫండ్స్ డైవర్షన్, భూముల తాకట్టుపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపప్రణాళికలకు పునరుద్ధరించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని, సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి హామీల అమలుపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, తెలంగాణ సంపదను ఢిల్లీకి పంపే విధానాన్ని ఆపి, రాష్ట్రాభివృద్ధికి ప్రత్యామ్నాయ ఆర్థిక విధానం రూపొందించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. అలానే బిఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం, సమానత్వం, ప్రాంతీయ అభివృద్ధి కోసం నిలబడుతుంది. ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌పై రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఏకమై, తమ హక్కుల కోసం, తమ అభివృద్ధి కోసం పోరాడాలని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, ఉన్నాం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, సీనియర్ నాయకులు మరియు ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, బిచ్చాల తిరుమలరావు, మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు బంక మల్లయ్య, గుండ్లపల్లి శేషగిరిరావు, బలుసు మురళి కృష్ణ, మొహమ్మద్ రఫీ, బురాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# అత్తాపూర్ సర్కిల్-20లో "స్వచ్ఛ సండే" కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం

**డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జీహెచ్ఎంసీ అత్తాపూర్ సర్కిల్-20 పరిధిలో మార్చి 22, 2026 (ఆదివారం) "స్వచ్ఛ సండే సరస్సు శుభ్రత కార్యక్రమం"ను ఘనంగా నిర్వహించారు. ప్రజల సక్రియ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా సరస్సుల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా శుభ్రత పనులు చేపట్టడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు. స్థానిక ప్రజలు, శానిటేషన్ సిబ్బంది, జీహెచ్ఎంసీ అధికారులు ఉత్సాహంగా పాల్గొని పరిశుభ్రతపై తమ బాధ్యతను చాటిచెప్పారు. కాటేదాన్ డివిజన్ పరిధి సాయి బాబా నగర్ లోని నర్సాబాయి కుంట కుంట సరస్సు నుండి కాటేదాన్ మెయిన్ రోడ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనానికి పరిశుభ్రమైన పరిసరాలు అవసరమని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా శానిటేషన్ ఆటో టిప్పర్ వాహనాలకు అప్పగించాలని సూచించారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల నిర్మూలనకు ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని 9 చెరువుల్లో కుడు శుభ్రత పనులు నిర్వహించబడినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ తిరుపతి, ఏఈఈ ఆశిష్, శానిటేషన్ సిబ్బంది, ఎంటమాలజీ విభాగం సిబ్బంది, ఆర్పీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు జీహెచ్ఎంసీ కట్టుబాటును పునరుద్ఘాటిస్తూ, ప్రజలందరూ స్వచ్ఛతను అలవాటు చేసుకుని నగరాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు....




# పిట్లం:శ్రీ వాసవి మహాశక్తి మహోత్సవం




**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం ఆర్యవైశ్య మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవి మహాశక్తి మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు,భక్తి కార్య క్రమాలు చేపట్టారు. అనంతరం "ఛలో భాగ్యనగర్" కార్యక్రమానికి పిలుపునిస్తూ ఆర్యవైశ్యుల ఐక్యత వర్ధిల్లాలని నినదించారు. సమాజ అభివృద్ధికి ఐక్యతే బలమని,ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉండాలని వారు పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి అభివృద్ధి చేయని ఊరు లేదు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు నియోజకవర్గంలో ఏ ఊరు పోయినా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధి కనబడుతుంది అని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం అన్నారు..చండూరు ,చౌటుప్పల్ మున్సిపాలిటీగా,చండూరు రెవెన్యూ డివిజన్ గా , డిండి ప్రాజెక్ట్,,శివన్న గూడెం ప్రాజెక్ట్ పనులను చేయించిన ఘనత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిదే అన్నారు.గతంలో మునుగోడు అభివృద్ధి గూర్చి నిరంతరం శ్రమించిన వ్యక్తి అన్నారు..ప్రతి ఇంటికి నీరు అందించారన్నారు.. పగిళ్ల సతీష్,మదనబోయిన పరమేష్, పోలగోని సైదులు,నల్లగొండ అంజి, జంగిలి సాంబయ్య,భూపతి రెడ్డి,ఈద శరత్,శేఖర్, దోటీ కర్ణాకర్, యడవెల్లి సురేష్ కుమార్,,బండారు శ్రీను,గాలి సైదులు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మక్త వెంకటాపూర్ గ్రామాని ఆదర్శ గ్రామం అభివృద్ధి చేస్తాం

**గ్రామ సర్పంచ్ కవిత హరినాథ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** మక్తవెంకటాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామని గ్రామ సర్పంచ్ కవిత హరినాథ్, కాంగ్రెస్ పార్టీ చౌడాపూరు మండల అధ్యక్షులు ఎల్పిటి అశోక్ కుమార్ సూచించారు. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం మక్తవేంకటాపూర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిదుల నుంచి 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను నాయకులతో కలిసి ఆదివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మక్త వెంకటాపూర్ గ్రామంలో ప్రతి వాడ గల్లీలో సీసీ రోడ్డు అండర్ డ్రైనేజీ లు వేసి గ్రామాన్ని పరిగి నియోజకవర్గంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,గ్రామ పెద్దలు వెంకట్,రామారావు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రకటించిన పథకాలకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు శూన్యం

- ఆరు గ్యారంటీలకు గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- మీడియా సమావేశంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎన్నికలలో ప్రకటించిన పథకాలకు నిధులు ఇవ్వడం శూన్యమని పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఎద్దేవ చేశారు. పరిగి పట్టణంలోని ఆయన నివాసంలో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారం కోసం ఎన్నికలలో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోనికి వచ్చిందని వారు దుయ్యబట్టారు. ఎన్నికలలో ఆరు గ్యారంటీలకు ఇస్తామని హామీ ఇచ్చి ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, 6 గ్యారంటీలలో ఒకే ఒక్కటి మహిళలకు ఫ్రీ బస్సు నెరవేర్చిందని మిగతా ఐదు గ్యారంటీలను బంగాళాఖాతంలో కలిపేసిందని వారు ఎద్దేవ చేశారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగితే ప్రతిపక్షాల నోరు నొక్కేస్తుందని, గడిచిన రెండున్నర సంవత్సరంలో 6 గ్యారంటీలకు నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు. ఎన్నికలలో చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదని ఇకనైనా ఎన్నికలలో ఇచ్చిన హామీలు మహిళలకు నెలకు 2500 రూపాయలు,వృద్ధులకు 2000 వేల ఉన్న పింఛను 4000 ఇస్తామని సిలిండర్ కు నెలకు 500 సబ్సిడీ ఇస్తామని రైతులకు రైతు భరోసా ఎకరాకు 15000 ఇస్తామని అది కూడా 12 వేలకు కుదించి రైతులను మోసం చేసిందని వారు పేర్కొన్నారు. నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాస్ అమలు చేస్తామని దరఖాస్తు చేసుకోమని చెప్పి అది కాగితాలకే పరిమితమైందని వారు తెలిపారు. అధికారంలోనికి వచ్చినప్పటి నుండి అందరినీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మోసం



చేస్తుందని వారు అన్నారు. రాష్ట్రంలో మోసపూరితమైన పరిపాలన నడుస్తుందని, పేద ప్రజలు కట్టిన ఇండ్లను కూల్చే పనిలో ఉందని,ప్రజల జీవితాలను రైతాంగాన్ని కూని చేసే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ రెడ్డి తెలిపారు. 10 సంవత్సరాల కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని,హామీలు ఇవ్వనివి కూడా వారు ప్రజలకు ఇచ్చారని వారన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని నియోజకవర్గాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేయాలని, లేనిపక్షంలో ప్రజలు తిరగబడే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని వారు అన్నారు. ఇంకా రెండేళ్ల కాలంలో కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోనికి ప్రజలు తీసుకరావడం ఖాయమని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ అరవింద్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ రవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ భాస్కర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారంఠ వరంగల్‌కు చెందిన కపిలవాయి లక్ష్మీనారాయణ రావు (58) కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు ఉదయం హైదరాబాద్ గచ్చిబౌలి వైపు కారులో బయలుదేరారు. కారు డ్రైవర్ రాజేష్ నడుపుతున్నాడు. ఉదయం సుమారు 7:10 గంటల సమయంలో శంషాబాద్ సమీపంలోని తొండుపల్లి గ్రామ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ పై ప్రయాణి స్తుండగా, ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో కారు అదుపుతప్పి లారీని వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముందుసీటులో కూర్చున్న లక్ష్మీనారాయణ రావు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. కారు వెనుక సీటులో ఉన్న హరి కుమారి, శ్రీదేవి, సంయుక్తలకు గాయాలయ్యాయి. డ్రైవర్ రాజేష్ కూడా గాయపడ్డాడు.గాయపడిన వారిని వెంటనే జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రాథమిక విచారణలో డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు డ్రైవర్ రాజేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని కలిసిన మజ్లిస్ శ్రేణులు

- శాస్త్రీపురంలోని నివాసంలో ఈద్ ముబారక్ తెలిపిన ప్రైమరీ యూనిట్ అధ్యక్షులు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు, ఏఐఎంఐఎం ( పార్టీ జాతీయ అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీని ఆదివారం పలువురు పార్టీ నాయకులు మర్యాదపూర్వకలంగా కలుసుకున్నారు. ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగను పురస్కరించుకుని శాస్త్రీపురంలోని ఆయన నివాసంలో ఎంపీని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మహమూద్ నగర్ మరియు హసన్ నగర్ పరిధిలోని మజ్లిస్ పార్టీ ప్రైమరీ యూనిట్ ప్రెసిడెంట్లు మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ హుస్సేన్, మహమ్మద్ బిలాల్ మిస్బా మరియు అబ్దుల్ కరీంలు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వారికి ఈద్ శుభాకాంక్షలు తెలుపుతూ, నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలతో కలిసి ఆయన కాసేపు ముచ్చటించి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.



# యోనెక్స్ సన్‌రైజ్ టోర్నీలో వేణు ముప్పాల ప్రతిభా ప్రదర్శన

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** నార్సింగి సర్కిల్ మణికొండ అలకాపూర్‌కు చెందిన జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారుడు వేణు ముప్పాల, యోనెక్స్ సన్‌రైజ్ 48వ ఇండియన్ మాస్టర్స్ నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ 2025-26లో విశేష ప్రతిభ కనబరిచారు. పురుషుల సింగిల్స్ మరియు డబుల్స్ విభాగాల్లో క్వాలిఫికేషన్ రౌండ్లను విజయవంతంగా దాటుతూ మెయిన్ డ్రాలోకి ప్రవేశించారు. పురుషుల సింగిల్స్ క్వాలిఫికేషన్ ఫైనల్లో, తమిళనాడుకు చెందిన శివ శంకర్‌పై వేణు ముప్పాల ఉత్కంఠభరిత పోరులో విజయం సాధించారు. 57 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో మొదటి సెట్ను 15-9తో గెలిచిన వేణు, రెండో సెట్ను 12-15తో కోల్పోయినా, నిర్ణాయక మూడో సెట్లో 15-11తో గెలిచి మెయిన్ డ్రాలోకి అడుగుపెట్టారు. పురుషుల డబుల్స్ విభాగంలో జ్ఞాన ప్రసాద్ రెడ్డితో జత కట్టిన వేణు ముప్పాల, నాలుగేళ్ల కృషికి ఫలితంగా కీలక విజయాన్ని అందుకున్నారు. క్వాలిఫికేషన్ ఫైనల్లో మహారాష్ట్ర టాప్ సీడ్ జోడీ సచిన్ భారతి, కౌశిక్ వర్తక్‌లపై మొదటి సెట్ను 13-15తో కోల్పోయినా, తరువాతి సెట్లను 15-10, 15-13తో గెలిచి 74 నిమిషాల పోరులో మెయిన్ డ్రాలోకి ప్రవేశించారు. సింగిల్స్, డబుల్స్




రెండింటిలోనూ క్వాలిఫికేషన్ నుంచి మెయిన్ డ్రాలోకి ప్రవేశించడం అరుదైన సాధనగా నిలిచింది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో కర్ణాటకకు చెందిన శికా లాంబ్‌తో కలిసి పోటీ పడిన వేణు, క్వాలిఫికేషన్ ఫైనల్లో చంద్ చావత్, మధు స్మిత జోడీపై మొదటి సెట్ను 15-13తో గెలిచినా, తరువాతి సెట్లను 11-15, 13-15తో కోల్పోయి తృటిలో మెయిన్ డ్రాను చేజార్చుకున్నారు.ఠజాతీయ స్థాయి క్రీడాకారుడిగా మాత్రమే కాకుండా, 'మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ' స్థాపకుడు మరియు ఛైర్మన్‌గా వేణు ముప్పాల భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

# గండిపేట సరస్సులో విషాదం యువకుడు మునిగి మృతి

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఖానాపూర్ గ్రామ సమీపంలోని గండిపేట సరస్సులో ఓ వ్యక్తి మునిగి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, శంకర్‌పల్లి మండలం మహారాజ్‌పేట్ గ్రామానికి చెందిన చెవ్వల్ల శ్రీనివాస్ (37) తన తల్లి అంథమ్మతో కలిసి శనివారం సరస్సుకు స్నానం కోసం వెళ్లాడు. మొదట తల్లి సురక్షితంగా బయటకు వచ్చినప్పటికీ, అనంతరం సరస్సులోకి దిగిన శ్రీనివాస్ తిరిగి



బయటకు రాలేదు. ఈ విషయం గ్రామ సర్పంచ్ ద్వారా కుటుంబ సభ్యులకు తెలియడంతో, వారు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే శోధన చర్యలు ప్రారంభించారు. ఆచూకీ లభించకపోవడంతో రాష్ట్ర విపత్తు స్పందన దళం (డి ఆర్ ఎఫ్) సహాయం కోరారు. ఆదివారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకున్న డి ఆర్ ఎఫ్ బృందం శోధన చేపట్టి, శ్రీనివాస్ మృతదేహాన్ని సరస్సు నుంచి వెలికి తీశారు. అనంతరం శవపంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.